సంఘసేవ

ఉన్న వూళ్లో భుక్తిగడిచే ముక్తిమార్గం లేక సూరిపంతులు భార్యాసమేతంగా చక్రధరపురం చేరేసేడు. చక్రధరపురంలోవున్న తెలుగువాళ్ళు తమకుటుంబాలకి తోడుగా మరొక తెలుగు కుటుంబం వచ్చినదికదా అని సానుభూతి ఉపకారం చూపించేరు. వెంటనే అక్కడ సూరిపంతులుకి బాంకులో గుమస్తా ఉద్యోగం దొరికింది. కొన్నాళ్ళ పోయ్యాక ఇల్లు మొదలయిన ఏర్పాటులు కూడా చేయిస్తామని బాంకు అధికారులు అన్నారుట. ఈ గ్రహస్థితి మారినందుకు సూరిపంతులు అమితానందం పొందేడు

అధికారులు ఇల్లిచ్చేవరకూ ఏదో ఒక చోట తల దాచుకోవాలి కాబట్టి ఎక్కడేనా అద్దెకి ఖాళీ వాటా దొరుకుతుందేమో అని తనతోటి ఉద్యోగి సహాయం తీసుకుని వెదకడానికి బయల్దేరాడు. వూరు వూరల్లా గాలించేడు. దండాకాపి, బాక్సికార్ఖానా, రాంచీ రోడ్డు, రైల్వే కాలనీ—ఎక్కడా ఇల్లు దొరకలేదు. నిరాశతో తిరుగుముఖం పట్టే సమయానికి జ్ఞాపకం వచ్చింది 'దిబ్బలపాలెం'

దిబ్బలపాలెంనిండా తెలుగువాళ్లే. అక్కడ వీచే గాలి తెలుగు గాలి. ఆఖరికి నేలను మొలిచే గడ్డి కూడా తెలుగు. అక్కడి కట్టుబొట్టు మాట తీరు బట్టి చూస్తే ఆ ఛాయల్లోకి వెళ్లగానే ఒక చిన్న తెలుగు గ్రామం చేరుకున్నట్లనిపిస్తుంది. దిబ్బలపాలెం అసలు పేరు 'డాండ్ మారి'. నివసిస్తున్న వాళ్ళందరూ వివిధకారణాల వచ్చి ఆంధ్రులవటాన్ని డాండ్ మారీలో ఉంటున్నారనిపించుకోవటం నామోషీగా తోచి విన్నవెంటనే అచ్చతెలుగు ముచ్చట ఒలికిపోయేటట్టు 'దిబ్బలపాలెం' అన్న పేరు పెట్టేరు. అయితేనేమి—బాంకుగుమస్తా సూరిపంతులు పాలెంలో ఉంటూన్న తక్కువ రకం ఉద్యోగస్తులతో కలిసి మెలిసి వ్యవహరించడానికి ఇష్టపడలేదు. అక్కడి తెలుగు వాళ్లలోనా నివసించడం! అంటూ మనసు పేచీలు పెట్టింది.

సూరిపంతులుకి మట్టుకు దిబ్బలపాలెంలోనే ఇల్లు రాసిపెట్టి ఉంది. ఇంటి యజమానితో మాట్లాడి వసారాలోనే అద్దె నిర్ణయించుకున్నాడు. ఇంటికి సదుపాయా లేమీ లేకపోయినా ఉన్నట్టుగానే తృప్తి పడ్డాడు. దూరంగా నుయ్యి పెరటివైపు కుళ్ళు నీళ్ళ నిలవలయి దుర్గంధంకొట్టే ఒక చిన్న రకం తటాకం. ఇంటి తలుపులు దిట్టమైనవి కావు పెంకుటిల్లే అయినా, గట్టిగా గాలి వీస్తే పై కప్పు ఎగిరిపోతుందేమో అన్నట్టుంది. వసారాలో వచ్చే అద్దె కొంచెం అంతకన్నా బాగుంటాయా అని సరిపుచ్చుకున్నాడు. పిల్లొంటినిమించిన కారణం కూడా మరొకటి లేకపోలేదు. సూరిపంతులు భార్య కాంతమ్మ చాలా అమాయకురాలు. మాటా మంతీ తెలియనిపోవడాన్ని ఏ పొరుగువాళ్ళమధ్యనో పడేస్తే ఇబ్బందే పడుతుంది. ఇక్కడా—అందరూ తెలుగు వాళ్లే కాబట్టి తగలన్లా వూసుపోవడానికి కావలసినంత అవకాశం ఉంది.

ఇల్లు శుభ్రం చేయించి సెలవురోజు కలిసి వచ్చిన ఒక మంచి ముహూర్తాన్ని భార్యా భర్తలు ఇంట్లో ప్రవేశించారు. పెట్టెలు, బట్టలూ, మిగిలిన సామగ్రి అన్నీ చక్కగా అమర్చుకున్నారు. కిల్లీ దుకాణం ఇంటికిదగ్గర్లోనే ఉంది. అక్కడకు కొంచెం దూరంలోనే కిరాణాకొట్టు. కావలసిన వంట సామగ్రి తెచ్చుకోవడానికి వీలుగా ఉంది. అయినప్పటికీ ఇప్పుడో అని జంకు పుట్టినా అంగడివాడు అరువివ్వకపోవడం జొప్పించదగినే నొప్పిలేకపోవడం కద్దు! అనుకుని సమాధానపరుచుకున్నాడు సూరిపంతులు. ఇల్లు చక్కబాటులో బాగా శ్రమపడి ఉండడాన్ని భార్యను పిలిచి కాఫీ పెట్టమన్నాడు.

“కాఫీ పొడుముందికాని పంచదార లేదండీ” అంది కాంతమ్మ

“అవునుకదూ! ఆ సంగతే మరిచిపోయాను. అసలు పాలు కూడా తేవాలిగ” అంటూ వాటిని తెచ్చే నిమిత్తం వీధులోకి బయల్దేరబోయేడు. ఇంతలో ఎదురింటి సత్తెమ్మ గుమ్మం ఎక్కుతూ ఉండడంచూసి “రండమ్మా! రండి!” అని ఆహ్వానించేడు.

“సదుపాయంగా ఉందా ఇల్లు. అన్నీ చక్కగా సర్దుకున్నారండీ!” అంది.

“ఆ! ఏదో!” అంటూ సూరిపంతులు నవ్వేడు. ఇంతలో కాంతమ్మ కూడా మాటలు వినడానికి క్రొత్త మనిషిని చూడడానికి అక్కడికే వచ్చింది

“మిమ్మల్నెక్కడో చూసినట్టు జ్ఞాపకం. కొట్టక్కిలో ఉండేవారా!” అంటూ సూరిపంతులుని చూస్తూ సత్తెమ్మ ప్రశ్న వేసింది

“ఎప్పుడో చిన్నప్పుడు ఉండేవాళ్ళం కొట్టక్కి మా తాతగారి వూరు.”

“ఆ! అలా అనండి అందుకే మిమ్మల్ని చూసిన వెంటనే పోల్చుకోగలిగేను. మాది కూడా కొట్టక్కే నేను కరణంగారి మనవరాలిని”

అనుకోకుండా సత్తెమ్మతో కలిసిన పరిచయానికి సూరిపంతులు సంతోషించేడు

“మా ఆయనంటే కొట్టక్కి వూరంతకీ తెలుసు. ఎలక్ట్రీ ఉద్యోగంచేసి కిందటేడే రిటైరయ్యాడు” అని ఇంకా స్వంత భోగట్టా చెప్తూన్న సత్తెమ్మను చూస్తూ “అయ్యయ్యో! నిలబడే మాట్లాడుతున్నారు. కూర్చోండి. కాంతం! ఆవిడతో మాట్లాడుతూ ఉండు. నేను బజారుకి వెళ్లొస్తాను” అన్నాడు సూరిపంతులు.

“ఇంకా ఇవాళ ఇంట్లో దిగేరో లేదో భార్యాగారి నొక్కర్తినీ వదిలి ఎక్కడకండీ అంత హడావుడి!” నవ్వుతూనే అంది సత్తెమ్మ. ఎంతసేపూ తన[illegible] మాట్లాడుతూ, కాంతమ్మని పలకరించకుండా [illegible] వచ్చిన సత్తెమ్మను గూర్చి 'విచిత్ర[illegible]' అనుకున్నాడు సూరిపంతులు.

కా. కృ. శర్మ

"కాఫీ తాగాలనిపించింది. అందుకు

"పాలు కావాలా ఏమిటి? అంత మాత్రానికే బజారుకెళ్లాలిటండీ" అని కాంతమ్మ వైపు తిరిగి "అమ్మడూ! నీకేమి కావలసివచ్చినా నన్నడుగు నేనిస్తాను" అంది సత్తెమ్మ.

"మీ కెందుకండీ మా గురించి శ్రమ "

"శ్రమేమిటి శ్రమ! ఒట్టి పుణ్యానికా ఏమిటి డబ్బులకేకదూ!" అంటూ సూరిపంతులు చేతులో పాలకోసరంఉన్న గిన్నె తీసుకుని ఎంత హాఠాత్తుగా ప్రవేశించినదో అదేవిధంగా సత్తెమ్మ నిష్క్రమించింది

"పంచదార కూడా కావాలండోయ్" అంటూ గుమ్మంలోంచే సత్మెమ్మకు వినపడేవిధంగా కాంతమ్మ చెప్పింది ఇంట్లో కొస్తూ "ఏమండీ! సత్తెమ్మగారు చాలా కలివిడి మనిషి కదండీ కొత్తవాళ్ళతో ఇట్టే పరిచయం చేసుకోగలదు" అంది

"వాళ్లా మనం కొట్టక్కివాళ్లం కదుటే అంచేత కాబోలు అలా అభిమానం చూపించుతున్నాది" బయటకలా అన్నాడుకాని సూరిపంతులు మనసులో తర్జన భర్జన పడుతున్నాడు. అనాహా

> సత్తెమ్మకు బెదుదు శంక రయ్యే. ఇంతకాలం ఈ చిట్కా తెలుసుకోలేక పోయిన సూరి పంతులు తన తెలివి తక్కువ తనానికి చింతంచడూ మరి !

చేస్తున్న సత్తెమ్మ తత్వం ఏ విధంగా ఎంణమిస్తుందా—అని. ఆవిడ డబ్బులు కూడా తీసుకోలేదు. 'తర్వాత తీసుకోదా' అని సమాధానపడ్డాడు. క్షణం పట్టలేదు. సత్తెమ్మ పాలూ పంచదార తెచ్చి ఇచ్చింది

"కొంచెం కాఫీ తాగి వెళ్దురుగాని" అన్న కాంతమ్మ మాటలు వినిపించుకోకుండానే తిరిగి వెళ్ళిపోయింది. గిన్నెలో పాలు చూసుకుని "ఒట్టి నీళ్ళ పాలు. అర్ధశేరు కూడా ఉండవండీ" అంది కాంతమ్మ సూరిపంతులుకి పాలు చూపిస్తూ.

"వూరుకుందూ! ఎన్నో కొన్ని. ఆపత్కాలంలో పరమేశ్వరుడిలాగ పాలూ పంచదారా స్వయంగా తెస్తే తక్కువా ఎక్కువా అంటావు. ఒట్టినే ఇచ్చింది చాలక."

"డబ్బులు పుచ్చుకోదా ఏమిటి!" తప్పకుండా పుచ్చుకుంటుంది అన్నట్లు వాక్యాన్ని పూర్తిచేసింది కాంతమ్మ.

సూరిపంతులూ కాంతమ్మా సందేహాత్మకంగా ఋుర అడిస్తూ నవ్వుకున్నారు. కాఫీ తయారయింది. కమ్మగాలేదనుకుంటూ పాలిచ్చిన సత్తెమ్మను విడిచి నీళ్ళపాలన తిట్టుకున్నారు సూరిపంతులు షాపుకి వెళ్ళాడు కాంతమ్మ గుమ్మంలో నిలబడి ఆవీధి ఎదురుగాఉన్న బీడిఫ్యాక్టరీ,మరికొంచెం దూరంగా ఒంటి పిల్లి రాకాసిలాఉన్న ఒక పాడుపడిన మేడ—అన్నీ చూస్తున్నాది. కాంతమ్మతో మాట్లాడడానికే ఎదురుచూస్తున్నట్లుగా సత్తెమ్మ వాళ్ళ వీధి గుమ్మంలోకి హడావుడిగా వస్తూ చిరునవ్వు నవ్వింది

"పాలెలా ఉన్నాయి అమ్మడూ?" అంది సత్తెమ్మ

"బాగానే ఉన్నాయండీ" బాగులేవని మొదటి రోజునుండే అసంతృప్తికరంగా సమాధానం ఇవ్వడం ఎందుకని అలా చెప్పింది కాంతమ్మ అదీకాక డబ్బులు కూడా పుచ్చుకోలేదు.

"అవి మా ఆవు పాలు మా ఆవు చిక్కటి పాలిస్తుంది"

"ఇవాళ్టికయితే మీ పాలు తాగేము కాని రేపటి నుండి ఎలాగా పాడుకవాళ్లని పెట్టుకోక తప్పదు మీరు అదృష్టవంతులు పాడి ఉన్నది"

"పాలవాడు ఏమీ! కర్మ!! మీకేమీ అభ్యంతరం లేకపోతే నేనే ప్రతిరోజూ ఇస్తాను ఎన్ని పాలు కావాలి"

"మేము ఇద్దరిమే కదండీ. మూడు పావులు ఎక్కడక్కని అయినా మా ఆయన్ను కనుక్కుని చెప్తాను లెండి."

మాటల్లోనే సూరిపంతులు చేతులో రెండు కిళ్లీలు పెట్టుకొని తిరిగొచ్చేడు కాంతమ్మ ఒక కిళ్లీ తీసుకుని వేసుకుంటూఉంటే, వీధిలోనే నిలబడి ఉన్న సత్తెమ్మ "పంతులుగారికి భార్య అంటే గొప్ప ప్రేమ" అంది కాంతమ్మ సిగ్గుపడింది. సూరిపంతులు మోహమాటంపడ్డాడు అదే అనువైన సమయంగా కనిపెట్టిన సత్తెమ్మ "పంతులు గారూ ! మీ ఆవిడ రోజూ పాలు తెచ్చిపెట్టమన్నారు. మాకు పాడి ఉంది కదా అని అలాగే అన్నాను. నాకసలు పాలమ్మడం అంటేనే చికాకు. ఏదో స్వయంగా అడిగేరుకదా అని మాకు సరిపోగా మిగిలినవి మీకు సర్దుబాటు చేస్తాను. సహాయం చెయ్యటం అంటే నాకు సరదా, ఆసక్తీను!"అంది సూరిపంతులు "సరే" నన్నాడు.

కాంతమ్మ భర్త నింట్లోకి పిల్చింది.

"పాలువాడికగా ఇమ్మని నేననలేదండీ. పాల అవసరం రోజూ ఉన్నదే అన్నాను"

"పోనిస్తూ! ఏంపోయింది. పాలుకదా వాడికగా ఇస్తానంది. మన ఎదురుగా పితికి, పాలు కొలుస్తుంది. ఆమాత్రందానికి పెద్ద బ్రహ్మాండం చేస్తున్నావు. ఎక్కడో పితికి సగానికి సగం నీళ్ళుపోసే పాడిక వాడి కన్న ఈవిడ నయమేకదూ!"

ఇంటి పనులలోమునిగి కాంతమ్మ మరేమీ మాట్లాడలేదు. భోజనంచేసి ప్రక్కమీద నడ్డివాలుస్తూ ఉంటే వీధిలోంచి 'పంతులుగారూ' అంటూ పిలుపు వినిపించింది.

"ఎవరండీ" అంటూ సూరిపంతులులేచి గుమ్మం

లోకొచ్చేడు. "ఓహో! శంకరయ్యగారా! ఏమిటి వంగతి" అన్నాడు. శంకరయ్య సత్తెమ్మ మగడు. శంకరయ్యకీ సూరిపంతులుకీ పరిచయం కిళ్లీ కొట్టుదగ్గర అయింది.

"మా సత్తి డబ్బు అడిగి పుచ్చుకోమంది. అందు కని"

"ఏం డబ్బులు! నేనేమీ అప్పు పుచ్చుకోలేదే"

"అప్పు కాదయ్యా! పంచదారా పాలూ ఇచ్చింది కదూ. వాటి ఖరీదు"

మాట్లాడుతూఉంటే శంకరయ్య నోట్లోంచి ఘాటైన సారా కంపు బయటకొచ్చింది. మత్తుగా తాగాడాన్నే ఏమో తూగిపోతున్నాడు. సూరిపంతులుకి భయం వేసింది ఇంకా ఎక్కువ మాట్లాడితే తంతాడో ఏమో అని డబ్బులు తేవడానికి లోపలికెళ్లేడు. "తాగి వస్తున్నాడే వెధవ!" అని భార్యతో చెప్తూ చిల్లర తన దగ్గర లేకపోవడాన్ని రూపాయి నోటు శంక రయ్య కిచ్చేడు. కాంతమ్మ వూరుకోలేకపోయింది "ఇంత రాత్రప్పుడు తాగుబోతు వెధవని మనమీద కుసికొల్పిందేమిటండీ సత్తెమ్మ!" అంటూ ఆ తాగు బోతు వాడెవడా అని సందేహాన్ని వెలిబుచ్చింది.

"వెధవెవడు వెధవ! దాని మొగుడే నువ్వు మరీను. చిల్లర ఎక్కడా ఉంచవు పిడికెడు పంచదారకీ, గుక్కెడు నీళ్ళపాలకీ రూపాయి ముడుపు చెల్లించవలసి వచ్చింది"

"నన్నడగలేకపోయారా"

'నిన్నడగడం వాణ్ణడగడం ఇన్ని చెయ్యడానికి టైమేదీ. వీధిలో వాడు తప్ప తాగి ఉన్నాడు అల స్యం అయిందంటూ తిట్లు మొదలు పెడితే నలు గురూ పొగవరూ" సూరిపంతులు చాలా విసుగు కున్నాడు. నిషాలోఉన్న శంకరయ్య మిగులు చిల్లర తెస్తాడన్న నమ్మకం లేకపోయింది

మరే అవాంతరాలూ లేకుండా ఆ రాత్రి గడిచి పోయింది. తెల్లవారుతూనే మళ్ళా సత్తెమ్మ ప్రత్యక్షం!!!

"ఇంత పొద్దెక్కిలేచేరేం? పాలు తీసుకోండి"

బద్ధకంగా ఒళ్లు విరుచుకుంటూ కాంతమ్మ పాలు తీసుకుని ఇంట్లోకొచ్చింది. "ఏమండీ! ఇవి పాలో నీళ్లో తెలియడంలేదు" అంటూ సూరిపంతులుని లేపింది.

"నాతో చెప్తే ప్రయోజనం ఏమిటి? నేనేం పాలవాడినా, లేకపోతే సత్తెమ్మ మొగుడినా? కోరి నువ్వే ఆవిడ దగ్గర వాడికగా పాలు పుచ్చుకుంటూ న్నావు. అనుభవించు" అన్నాడు కసురుకుంటూ.

తెల్లవారేసరికి చీవాట్లుతిన్న కాంతమ్మ కంట నీరు పెట్టుకుంటూ కాఫీ పెడుతూంది 'పాల విష యంలో సూరిపంతులే స్వయంగా 'సరే' అన్నాడు. కాంతమ్మ అమాయకురాలే! అన్న స్ఫురణ కలిగి "ఛ! ఛ! అదేమిటి కాంతం! వూరుకో. నేను కోపంగా అన్నానా ఏమిటి" అంటూ ఓదార్చేడు

నవ్వుకుంటూ ఇద్దరూ కాఫీ తాగేరు పాలన్నీ నీళ్ళలా ఉండటాన్ని, వేరే నీళ్లుపెట్టి డికాషను తియ్యకుండా పాలల్లోనే పొడుంవేసి కాఫీ తయారు చేసింది.

"పాలన్నీ ఇప్పుడే అయిపోయాయి. మధ్యాహ్నా నికీ, సాయంత్రానికీ ఎలాగ!" అంటూ సందేహం వెలిబుచ్చింది.

"ఇప్పుడు వెళ్ళి తెస్తానులే అంటూ సూరి

సంఘ సేవ

పంతులు షర్టు వేసుకుని బయల్దేరబోయేడు. దారిలో కూరలు కూడా కొనుక్కోవచ్చునుకదా అని సంచీ, గిన్నె పట్టుకుని జోడు తొడుక్కుంటూ ఉండగానే సత్తెమ్మ ఎదురుగా వస్తూ "కాంతమ్మా! మీ ఆయన గిన్నె పట్టుకుని బయల్దేరారు. పెరుగు కా ఏమిటి" అంది.

పాలకోరకని చెప్తే మరో ఇన్ని నీళ్ళపాలేకదా ఇచ్చేది, పది గంటల భోజనానికి పెరుగు కూడా లేదు. అని అనుకుంటూ "పెరుగుకే" అని సమాధానం చెప్పింది.

"గిన్నె ఇలా ఇవ్వండి పంతులుగారూ! మీరు పెద్ద ఉద్యోగస్థులై ఉండి గిన్నె పట్టుకుని పెరుగుకోసరం వీధులోకి బయల్దేరడం ఎంత చిన్నతనం" అంటూ

ఒకడు:- రాత్రినుంచి గుండె ఎందుకో విపరీతంగా కొట్టు కుంటున్నదండి.

డాక్టరు:- మీరేమి భయ పడకండి. తొందరలోనే ఆగి పోయేటందుకు ఘాటైన మందు యిస్తాను.

—తటవర్తి వీరభద్రరావు (కాకినాడ)

సూరిపంతులు చేతులో గిన్నె తీసుకుని సత్తెమ్మ చర చరా వెళ్ళిపోయింది.

"పెరుగు కూడా ఆవిడే ఇస్తుంది కాబోలే" అని భార్యతో చెప్తూ, సంచీ ఒక్కటే భుజంమీద పడ వేసుకుని బజారు కెళ్లేడు.

'ఇకమీద గిన్నెకాని, గ్లాసుకాని పట్టుకుని వీధులోకి రా నియ్యదు' అని అనుకుంటూ ఉండ గానేసత్తెమ్మ తన గుమ్మంలోనే నిలబడి కాంతమ్మని కేక వేసింది, పెరుగు తీసుకుని వెళ్లమని. కాంతమ్మ ఆశ్చర్యపోయింది. తన భర్తని 'పెద్ద ఆఫీసులో ప్రభువి వి' అంది అటువంటి ప్రభువుగారి భార్యఐన కాంతమ్మని పాలూ పెరుగూ అమ్ముకుని జీవిస్తూన్న సత్తెమ్మ, నౌకరునిపిల్చి చెప్పినట్లు పెరుగు గిన్నె తీసుకుని వెళ్ళమని చెప్పింది ఎలా తీసుకుని వెళ్ళిందో అలాగనే ఇచ్చెయ్య రాదూ. 'తప్పదు' అనుకుంటూ, రెండ ణాల పెరుగుకోసరం పది హేను రూపాయలు విలువగల స్టీలుగిన్నె వదులుకోలేక, సత్తెమ్మ గుమ్మం

లోంచి తెచ్చింది మరొకచోట పాలు కొని తేవడానికని సూరిపంతులు సిద్ధమవుతూఉంటే, ఆ పనికి నేర్పుగా ఆటంకం కలిగించింది సత్తెమ్మ కూరలుకొని తెచ్చిన తర్వాత టైముండదు. భోజనంచేసి ఆఫీసుకి పోవాలి. పాలవాళ్ళు ఎక్కడుంటారో, వాళ్ళతో ఏ భాషలో మాట్లాడాలో తనకు తెలియదు అంటే మధ్యాహ్నా నికి కూడా సత్తెమ్మ నీళ్ళపాలు తప్పవన్నమాట! నేర్పంటే సత్తెమ్మదే అనుకుంది కాంతమ్మ. ఈ భాగవతం ఎన్నాళ్లో చూడాలనుకుంటూ పనిలో పడింది.

సూరిపంతులు కూరలు కొనుక్కొని సత్తెమ్మ ప్రవర్తనని తలంచుకుంటూ ఆశ్చర్యపోయాడు 'మా మూలుగా డబ్బు అడిగి పుచ్చుకోకుండా, తాగుబోతు శంకరయ్యని మీదకుసికొల్పింది అల్లరి పెడితే శంక రయ్య ద్వారా రచ్చకీడుస్తానని బెదిరింపు కాబోలు' అనుకున్నాడు 'సరిలే! ఇలా ఎన్నాళ్లో చూద్దాం. కాకపోతే ఈలోపుగా మరో ఇల్లు చూసుకోవచ్చు' అని సరిపుచ్చుకున్నాడు.

"ఎలాగుంది పెరుగు" అంటూ గుమ్మం ఎక్కు తూనే కూరల సంచీ అందించుతూ అడిగేడు కాంత మ్మని.

"తినబోతూ రుచెందుకూ" అంటూ విసు క్కుంది కాంతమ్మ "ఇది మరొక దండుగన్న మాట!" ఇద్దరూ నిశ్శబ్దంగా భోజనం చేసేరు. ఇద్దరి మనస్సులూ ఆలోచనలతో సతమతమవు తున్నాయి

ఆఫీసుకి వెళ్ళడానికి బట్టలు వేసుకుని సైకిలు వీధి గుమ్మంలో పెట్టేడు. వెనకాతలే కాంతమ్మ కూడా అనుసరించింది అప్పటికప్పుడే గుమ్మంలో నిలబడి కనిపెడుతూన్న సత్తెమ్మ సూరిపంతులుని చూసి "పంతులుగారూ! డబ్బు లిప్పిస్తారా" అంది.

"పెరుగు డబ్బులు కాబోలు నువ్విచ్చెయ్యవే" అంటూ సత్తెమ్మకు వినబడేటట్లు కాంతమ్మతో చెప్పేడు

"ఒక్క పెరుగుకే కాదండీ నిన్నటి పాలూ పంచదారా కూడా కలుపుకొని మొత్తం రూపాయి పావలా అయింది" అంటూ సత్తెమ్మ సూరిపంతులు అభిప్రాయాన్ని సరిదిద్దింది

"పాలకీ పంచదారకీ నిన్ననే శంకరయ్యగా రడు గుతే రూపాయిచ్చేనండీ"

"ఆయనకెందుకిచ్చేరూ! నాకే ఇవ్వవలసింది"

"మీరే పంపించేరన్నారే ఆయన."

"నేనేమీ పంపించాలేదు డబ్బులడగమనసూలేదు. ఒట్టి తాగుబోతు. తాగడానికే ఖర్చుచేసి ఉంటాడు. వాడికి డబ్బు లిచ్చేముందు నన్నడగవలసింది పోనీ లెండి ఇప్పుడేమీ మించిపోయిందిలేదు రాగానే ఆయ న్నడిగి మీ డబ్బు మీ కిప్పిస్తాను ప్రస్తుతానికి ఆవుకి గడ్డిలేదు. మీ రివ్వవలసిన రూపాయి పావలాఇస్తే గడ్డికొంటాను" అంది సత్తెమ్మ. సూరిపంతులుకి ఏమనాలో బోధపడలేదు రాత్రికి రాత్రి శంకరయ్య తాగి ఇంటిమీదపడితే రూపాయి వాడి ముఖాన్న కొట్టవలసి వచ్చింది. ఇప్పుడు సత్తెమ్మ కూడా డబ్బులు గుంజుతూంది కాంతమ్మనుచూసి "ఆవి డ మాటలను నువ్వు కూడా వినడం మంచిదేఅయింది. లేకుంటే నాకు తెలియకుండా నీనుండికూడా మరో రూపాయిపావలా వసూలుచేసి ఉండును" అన్నాడు.

"ఆలోచిస్తున్నారేమిటి పంతులుగారూ. మీ రూపాయకేమీ తకరాలేదు. ఆయన వచ్చిన వెంటనే అడిగి ఇచ్చేస్తాను" అంది సత్తెమ్మ. కాంతమ్మ దగ్గర నుండి తీసుకొమ్మని చెప్తూ సూరిపంతులు సైకిలు ముందుకు పోనిచ్చేడు. సత్తెమ్మ డబ్బులు వసూలు చేసింది.

మధ్యాహ్నం మూడు గంటలయింది. కాంతమ్మ నిప్పు చేసింది. సత్తెమ్మ వీధిలోంచి పిల్చుకుంటూ లోపలికొచ్చింది. "అబ్బ! ఏమీ తోచడంలేదు కాంతమ్మా. మరి నీకెలా కాలక్షేపం అవుతున్నాదో ఏమో?" అంటూ కూర్చుంది.

"అదేమిటి ఉప్మా తయారు చేస్తున్నావేమిటి"

"అవునండీ. మధ్యాహ్నం టిఫినుకని"

కాంతమ్మ ఉప్మా తయారుచేసి రుచి చూడమని సత్తెమ్మ క్కూడా కొంచెం ఇచ్చింది.

"చాలా బాగుంది కాంతమ్మా. నీచేతిపాకం చాలా రుచిగా ఉంటుందే" అంటూ కాంతమ్మని ఉబ్బవేసి, మనసులోలేని సంతోషాన్ని వెలిబుచ్చి, సగానికిపైగా చేసిన ఉప్మా తినేసింది. సంతోషిస్తూ తిన్నదికదా అని అడగనిదీ చెప్పదేమో అని రూపాయి విషయం నెమ్మదిగా కోపం రాకుండా అడిగింది. దండువాళ్లని చూస్తే కాంతమ్మకి అసలే భయం.

"అదేమిటి కాంతమ్మా. అలా మాట్లాడుతావు. ఒక చచ్చు రూపాయికోసం పెద్ద బేంకు బాబుగారి పెళ్లానివై ఉండి గడియ గడియకీ అడుగుతావు. నీదగ్గర అప్పుపుచ్చుకున్నానా ఏమిటి. తాగేవాడికి డబ్బిస్తే ఆ సొమ్ము తిరిగి వస్తుందనే అనుకున్నావా? అసలు నిజం ఏమిటంటే—మీరు రూపాయి ఇవ్వలేదనే అన్నారు మా ఆయన. ఇప్పుడెవరిమాట నమ్మడం! తగువులాడే మనుష్యులలా ఉన్నారు కాని మీరు మంచివాళ్లలా లేరు. పేచీమనిషివని తెలిస్తే నీ ఉప్మాయే తినకపోదును" అంటూ సత్తెమ్మ (తేన్చు)కుంటూ కోపంగా తిరిగి వెళ్ళింది.

"ఎంత ధారణపు మనిషి. కావలసినంత ఉప్మాతినేసిన తర్వాత నీ ఉప్మాయే తినకపోదును అని కోపం కూడా తెచ్చుకుంది" అనుకుంది కాంతమ్మ. పరధ్యానంగా విచారంగా కూర్చున్న కాంతమ్మనిచూసి గుమ్మంలో అడుగుపెడుతూనే అడిగేడు సూరిపంతులు.

"ఏం అలా ఉన్నావు"

"నేనీ ఇంట్లో ఉండలేనండీ. సత్తెమ్మ గ్రద్దలా పీక్కుతింటుంది"

"మెల్లిగా అను మెల్లిగా. వింటిరా అంటే బొడ్డు పట్టుకుని లాగెయ్యగలదు."

"మనం ఈ ఇంట్లోదిగి మూడు రోజులు కూడా కాలేదు. రెండు రూపాయలకుపైగా డబ్బు తీసుకుంది. ముందు ముందు ఇంకా ఎంత ఇబ్బంది పెడుతుందో ఏమిటో!"

"అయితే ఆవిడ రూపాయి ఇవ్వలేదన్నమాట!"

"ఇవ్వలేదు. పైగా మూడు గంటలకొచ్చి పావు మొరుం ఉప్మా కూడా తింది. నాతో దెబ్బలాడి నాకు చీవాట్లుపెట్టి మరీ వెళ్ళింది. శంకరయ్య తనకు రూపాయే ఇవ్వలేదని చెప్పేడుట!

"గడుసుముండ. ఆ డబ్బు కూడా తీసుకునే ఇవ్వలేదని బుకాయిస్తున్నాదేమో"

"నన్ను నానా మాటలూ అందీ" అంటూ ఆ విషయం తలంచుకుని కంటనీరు పెట్టుకుంది కాంతమ్మ.

"అదేమిటి కాంతం! చిన్నపిల్లలాగ క్షణ క్షణానికీ ఏడుస్తావు. దాని శని నిరగడ అవకుండా ఉంటుందా. మనం ఇంకా ఈ వీధికి, ఈ ఇంటికీ కొత్త కాదూ. అందుచేత మనలని జలగలాగ పట్టుకుని వదలకుండా ఉంది."

"ఆ మాటలన్నీ నాతో అనీ కన్న ఆసత్తెమ్మతో అనకూడదుటండి."

"అక్కడే పొరపాటు పడ్డావు. ఆవిడ మాటలకి బెదురుతుందే. మీదు మిక్కిలి తాగుబోతు వెధవలని మనింటిమీదికి పంపిస్తుంది."

"అయితే ఈ ఇల్లు ఖాళీ చేసిపోదాం"

"ఆ అవకాశమేఉంటే ఇంతసేపు ఆలోచనెందుకూ"

"సరిలెండి. పాలు తీసుకురండి"

"మధ్యాహ్నం తేలేదూ?"

"ఎక్కడనుండి తేనడం. వెధవపాలు. సత్తెమ్మే కదూ మళ్ళా ఇవ్వాలి"

"ఊ! ఆ గిన్నె ఇలాపడెయ్. పెరట్లోంచి

> 'పొట్టకోసినా అక్షరం ముక్క రాద'ని హేళన చేసినందుకు చాలా కాలంగా బాధ పడుతున్న షాపు కారుగారొకరు ఆపరేషన్ చేసుకోవలసివచ్చింది. ఇదే సమయమనుకుని ఆయన ఒక చిన్న అక్షరం—ప్లాస్టిక్ తో చేసింది—మింగాడుట.

వెళ్ళితెస్తాను. వీధులోంచివెళ్తే ఆముండ మళ్ళా పట్టుకుంటుంది.

సత్తెమ్మకంటపడకుండా జాగ్రత్తగా పాలు పట్టుకుని తిరిగొచ్చేడు సూరిపంతులు. అప్పిచ్చినవాళ్ళ కంట పడకుండా తప్పించుకుని తిరిగే అప్పు పుచ్చుకున్నవాళ్లు జ్ఞాపకం వచ్చేరు.

"కర్మ కాకపోతే అందరిలాగే మనలని కూడా హాయిగా వీధులో వెళ్ళనివ్వకుండా దొడ్డితోవ పట్టించింది. సత్తెమ్మని తప్పించుకోవడానికి ఓర్మి ఉపాయం కావాలి. అది అడ్డూ ఆటంకంలేక బలిసిపోయిఉన్న దున్నముచ్చు. అప్రమత్తంగా మనం ఉంటూ దానిమీద వల విసరాలి. తప్పిపోయిందో ఆ వలతో సహా మనలని కూడా ఈడ్చుకునిపోతుంది" అనికాఫీ తాగుతూ సత్తెమ్మనిగూర్చి తాను గ్రహించినది కాంతమ్మకు బోధపర్చేడు.

రోజులు గడుస్తున్నాయికాని సత్తెమ్మ వీళ్లని వదిలిపెట్టలేదు. ప్రతిరోజూ కావలసివచ్చే చిన్న చిన్న అవసరాలన్నీ సత్తెమ్మే తీర్చేది. ఇంకొకవిధంగా ఆ అవసరం గడుపుకోవాలనుకున్నా ఒప్పుకొనేది కాదు. రెట్టింపు విలువలు కూడా రాబట్టుకొనేది. సత్తెమ్మ చిల్లర వస్తువులు అమ్ముకొని డబ్బు ఆర్జిస్తుందనీ, ఆవిడకి వాడుకవాళ్లు కాంతమ్మలవంటి నరసమ్మలూ, సుబ్బమ్మలూ అని క్రమేణా తెలిసింది. అలుపుడినిమించిన బలుపుడు ఎవడేనా దారితప్పి అవసరంపడి వచ్చినా వాడిమీద విరుచుకునిపడేది. తాను అంగడి పెట్టలేదనీ, నానా అడ్డమైన వాళ్ళూ వచ్చి తన పరువు తీస్తున్నారనీ ఇంకా ఇంకా ఏమిటేమిటో పేర్చి వర్ణానలు చేసేది.

ఈ విధంగా సత్తెమ్మ చేస్తూన్న దోపిడీవలన సూరిపంతులు ఆర్థికంగా ఎక్కువ బాధపడ్డాడు. ఆవిడ ఇచ్చే నీళ్ళపాల వాడిక తప్పలేదు. ఒకనాడు ప్రక్క పల్లెటూరు పాలవాడు రోజూ పాలు నమ్మకంగా కొలుస్తానంటూ సూరిపంతులు గుమ్మం ఎక్కుతూఉంటేనే సత్తెమ్మ మహాభూతంలాగ దారి కాచి వాడిని ఆపింది. "నువ్వెవడివిరా! నా వాడుక వాళ్ళకి పాలివ్వడానికి. నానోట్లో దుమ్ముపోస్తే నీ కేమిటి లాభం. పోతావా పోవా ఒడ్డిముండాకొడకా" అంటూ పెద్ద కలహం రేపింది. సత్తెమ్మనివాడు, వాడిని సత్తెమ్మ అనరాని మాటలన్నీ అనుకున్నారు. ఇదంతా సూరిపంతులు గుమ్మంలోనే. ఈ సంఘటనవలన సూరిపంతులు సత్తెమ్మతో పేచీ పెట్టుకోవడానికే భయపడ్డాడు. రెండురోజుల కొకసారి మూడు రోజుల కొకసారి సత్తెమ్మ స్వయంగానచ్చి ఏదో ఒక నెపమ్మీద రెండూ మూడూ రూపాయలు అప్పు అంటూ పట్టుకుని వెళ్లేది. ఒకమారు అవుకి గడ్డి లేదని, మరొకసారి తెలకపిండిలేదనీ ఏదో ఒకసాకు చెప్పేది. పైగా "పంతులుగారూ మీరు మరొక విధంగా భావించకండి. ఎన్నెన్ని రూపాయలు మీరిస్తున్నారో అన్నీ రాస్తూనే ఉన్నాను. పాలకి అయిన మొత్తంలోంచి ఈ అప్పు కోసేసుకుందురుగాని" అంటూ సంజాయిషీ చెప్పేది. సూరిపంతులుకి ఏమనడానికీ పాలుపోలేదు! ఏమి చేయడానికీ తోచదు!!

మరొకచోట ఇల్లు చూడమనీ, ఆ ఇల్లు ఖాళీ చెయ్యమనీ కాంతమ్మ రోజూ చెవి కట్టుకుని సూరిపంతులుకి చెప్పింది. సూరిపంతులు తాననుభవిస్తున్న ఇక్కట్లు అన్నీ పూసగుచ్చినట్లు ఆఫీసువాళ్ళతో మొర పెట్టుకుంటూ, తనకు ఎంత వేగంగా ఇల్లు ఇప్పిస్తే అంత మంచిదని, ఇల్లు లేకపోవడంవలన మనశ్శాంతి దక్కడంలేదనీ ముగించేవాడు. పరిస్థితులు అనుకూలించినప్పుడు ఎవరితో ఎవరు ఎన్నిచెప్పినా మంచి జరగాలంటే చాలా ఆలస్యమవుతుంది.

ఆ నెల గడిస్తే ఒక యుగం గడిచినట్లనిపించింది.

జీతం అందుకుని ఇవ్వవలసిన వాళ్ళందరకూ ఇచ్చి సత్తెమ్మ పాల సొమ్ము కూడా తేల్చుకొనే నిమిత్తం వెళ్లేడు.

"పాల గురించి డబ్బు సర్దాలుగున్నర అయిందండీ"

"లెక్కవేసి మీరేచెప్పాలి పంతులుగారూ! నాకేం తెలుస్తుంది ఆడదాన్ని."

"నేను మీ కిచ్చిన రొక్కం ఇరవై ఆరురూపాయలైంది."

"ఊ!"

"మిగిలిన సొమ్ము ఇప్పుడు నాకిస్తే చాల సదుపాయం చెసినవాళ్లవుతారు.

"నా దగ్గర డబ్బెలా వుంటుంది. పంతులుగారూ! మీకు తెలియదా! ప్రస్తుతం మూడు పావులుకదా తీసుకుంటున్నారు. శేరున్నరపాలు తీసుకొండి ఇటే

తీరిపోతుంది మీ అప్పు"

"సేరున్నర పాలు మేమేం చేసుకుంటాం. ఇద్దరమే కదా"

"పాలు ఏంచేసుకుంటారో కూడా తెలియదా. ఒట్టి అమాయకులులాగ ఉన్నారే. ఎర్రగా కాగ పెట్టుకుని మీగడపాలు త్రాగండి. ఇప్పటికే మీరు

సంఘసేవ

సన్నంగా ఎలకలాగున్నారు. కాంతమ్మగారు మీకన్నా మరీ అన్యాయం. డబ్బు దాచుకుని ఏమిటి చేస్తారు. తినడానికి అనుభవంలేనప్పుడు. మా ఆవుపాలు చాలా మంచివి" అని ఒక ఉపన్యాసం ఇచ్చేసరికి సూరిపం తులుకి తల తిరిగినంతపనైంది.

సముద్రతరంగాలలాగ ఆలోచనాపరంపరలు

(51 వ పేజీ చూడండి)

HBS 19-X52 TL లండన్‌లోని ఇరాస్మిక్ తరపున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ చేత భారత దేశంలో తయారు చేయబడినది.

సంఘసేవ

(20-వ పేజీ తరువాయి)

ముమ్మరంగా ఆక్రమించడంచేత సూరిపంతులు కొన్ని క్షణాలపాటు నిశ్శబ్దంగా నిలబడిపోయాడు. సత్తెమ్మ చిరునవ్వు ముఖంతో సూరిపంతులునీ గుమ్మంలోనే తచ్చాడుతున్న కాంతమ్మనీ చూస్తూ నిల్చుంది. నిష్కర్షగా మిగిలిన వాళ్ళతో అందరూ వ్యవహరించినట్లు సత్తెమ్మతో సూరిపంతులు వ్యవహరించలేకపోతున్నాడని కాంతమ్మకు విసుగూ కోపమూ రెండూ వచ్చాయి.

"సరే" అంటూ తిరిగి వెళ్ళబోతూఉంటే "ఓహో పంతులుగారు!" అంటూ ముఖపరిచయంఉన్న ఒక వ్యక్తి పలకరించేడు. అతడు సత్తెమ్మకోసం వచ్చినవాడవడాన్ని ఆ దిక్కుగా తిరిగి "ఇదేమిటమ్మా! చిన్న పిల్లడిని పంపించావనా ఈ రాళ్ళపప్పు ఇచ్చేవు" అంటూ అడిగేడు.

"మీకు అవసరం లేకుంటే తిరిగి ఇచ్చేయండి కాని రాళ్ళూ బెడ్డలూ అని మాత్రం పేర్లు పెట్టకండి. నా దగ్గర సామానులన్నీ చాలా నాణ్యమైనవి"

"నాణ్యమైనవైతే ఇంకెవరికైనా అమ్ముకో. నాకు మాత్రం అంటకట్టకు" అంటూ తన చేతిలోని పప్పు పొట్లాం సత్తెమ్మకు ఇచ్చేడు.

"నాకేం సరుకు చెల్లకపోదు ఇచ్చెయ్యండి ఇంతకీ నేనేం దుకాణం పెట్టేనా ఏమిటి.మీకు తొందరగా కావాలి కాబట్టి దూరంగావున్న బజారుకి వెళ్ళలేరు కాబట్టి నా చేతనైన సహాయం చేసేను"

"ఎందుకమ్మా ప్రతిదానికీ అన్ని మాటలు. నీ సంఘసేవ సంగతి నాకు తెలీదూ"

ఈ ఆఖరు మాటలు ఆవిడకు వినపడలేదో, వినబడినా లక్ష్యంలేదో తెలియలేదు. సూరిపంతులు నిశ్శబ్దంగా ఏమి జరగబోతుందో అని కుతూహలంగా ఆ ఇద్దరి సంభాషణా విన్నాడు. సత్తెమ్మ పప్పు ఇంట్లోపెట్టి డబ్బు తిరిగి ఇచ్చింది.

"తీసుకోండి మీ డబ్బులు" అంటూ ఒక పావలా కాసు ఆ వ్యక్తి చేతులో పడేసింది. చెల్లుతుందో చెల్లదో అని అతడు ఇటూ అటూ తిప్పి చూసుకున్నాడు.

"చెల్లని పావలా ఇచ్చేవేవమ్మా!" అన్నాడు కోపంగా.

"చెల్లదూ? అయ్యో నా కళ్ళుకాల! ఇందాక మీ అబ్బాయి అదే పావలాకాసిస్తే మంచిదే కాబోలు అని డబ్బులపెట్లో పడేసాను"

"నేను చిచ్చుపావలా ఇచ్చి పంపించలేదే. అన్నీ తయారుపైసలు లెక్కపెట్టి కుర్రాడికిచ్చేను."

"చూసేరా పంతులుగారూ ఆ మనిషి ఖూకటుంపు" అంటూ సూరిపంతులుని మధ్యవర్తిగా తీసుకొచ్చింది.

"ఏమమ్మోయ్! పిల్ళనీ, వాళ్ళనీ మధ్యవర్తులుగా తీసుకురానక్కర్లేదు. మావాడు ఈ చిచ్చుపావలాయే ఇచ్చేడని నీకు అనిపిస్తే ఇది నీదగ్గరే ఉంచుకో" అని పావలాకాసు విసిరికొట్టి వెళ్ళిపోయేడు. సత్తెమ్మ క్రిందపడిన పావలాతీసుకుంది. రెండడుగులు వేసిన ఆ వ్యక్తి హఠాత్తుగా తిరిగి సత్తెమ్మని చూస్తూ, "పావలా లాభం వచ్చిందని సంబరంకాదు. శంకరయ్యతోచెప్పి నిన్ను తన్నించకపోతే నా పేరు మారు పేరు అనుకో" అన్నాడు.

ఈ మాటలు విన్నవెంటనే సత్తెమ్మ బెదురు చూపులు చూసింది. "ఉండవయ్యా ఉండు" అంటూ బొడ్డుకొంగులోనుంచి డబ్బులు విప్పి ఇచ్చింది. అతను నవ్వుకుంటూ వెళ్ళిపోయేడు.

ఈ అకస్మాత్సంఘటన ఫలితంగా సత్తెమ్మ ముఖం వివర్ణమవడం సూరిపంతులు చూసేడు. సత్తెమ్మ తనకు కలిగిన కంగారు కప్పిపుచ్చుకుంటూ సూరిపంతులుతో చెప్పింది. "వాడొక పిచ్చి వెధవ' పంతులుగారూ! మా ఆయనతో కలిసి తాగుతాడు. అంచేత వాళ్ళిద్దరికీ స్నేహం. తాగుడుమైకంలో ఏవేవో పోటీలుచెప్పి నన్ను కొట్టిస్తాడు" అంటూ తన అక్కసంతా వెళ్ళగక్కుతూ తిట్టింది ఆ వ్యక్తిని.

సత్తెమ్మ తన విషయంలోనే కాకుండా ప్రతి వ్యక్తితోనూ ఒకేవిధంగా ప్రవర్తిస్తుందనీ, డబ్బు కోసరం ఏ గడ్డి కరవడానికేనా వెనుకాడదనీ, ఆమె రక్తంలోని ప్రతి అణువూ ఇతరుల అనవకాశ పరిస్థితులని అనువుగా తీసుకొని దోచుకోవడానికే ఎదురు చూస్తుందనీ సూరిపంతులు గ్రహించుకున్నాడు. "సత్తెమ్మకు పక్క బెదురు శంకరయ్యే' అని తెలిసినందువలన ఇన్నాళ్ళవరకూ శంకరయ్యతో ముభావంగా ఉండడం, పిల్చినా పలకరింపులతోనే మాటలు పూర్తిచేసి దూర దూరంగా తిరగడం ఇవన్నీ తన తప్పే అని తన తెలివితక్కువదనానికి విసుగుకున్నాడు.శంకరయ్యతో స్నేహంచేస్తే సత్తెమ్మ అంత నిరాఘాటంగా ఇబ్బంది పెట్టకపోనేమో! ఆవిడ దుష్టత్వం మూలంగా కంటనీరు పెట్టని రోజేలేదు కాంతమ్మకు! సత్తెమ్మపీడ ఏవిధంగానైనా నివారించుకోవాలి' అని నిశ్చయించుకుంటూ సూరిపంతులు ఇంట్లో కొచ్చేడు.

> ఒక ఊరికి వచ్చే రైలు రోజూ ఆలస్యంగా వచ్చేది. ఒక రోజు ఆ రైలు రైట్ టైమ్‌కే వచ్చింది. వెంటనే ఆ ఊరివాళ్లు ఆ యింజను డ్రైవర్ మెడలో దండలు వేసి ప్రశంసించారు. ఆ తర్వాత డ్రైవరు మాట్లాడుతూ "నిన్న ఉదయం రావలసిన రైలు ఈ వేళ వచ్చింది. అందుచేత మీ గౌరవానికి నేతగను" అని మెళ్లో దండ తీశేశాడు.
>
> ఆర్.వి. గోపాలరావు (విశాఖపట్టణం)

2

కొండే రెండు రోజులు వరసగా రెండు రూపాయలు తన వాంఛితం కోసరం ఖర్చు చేసుకో.ని సూరిపంతులు శంకరయ్య కివ్వడం జరిగేసరికి అప్పటికే ఇద్దరి మధ్యా ఉన్న పరిచయం స్నేహంగా మారింది. తాగుడు నిషాలో ఉన్నప్పుడు తప్ప మిగిలిన అన్ని వేళలలోనూ అవకాశం ఉన్నప్పుడల్లా శంకరయ్య సూరిపంతులుతోనే ఉండేవాడు. చిన్నప్పుడు నేర్చుకున్న రామాయణంలోని పద్యాలు చదివి సూరిపంతులు బోధపరుస్తూఉంటే తగు మాత్రం కూడా చదువులేని శంకరయ్య ఆనందంతో ఉక్కిరి బిక్కిరయ్యేవాడు. బంధువులకీ స్నేహితులకీ ఉత్తరాలు రాయవలసి వచ్చినా సూరిపంతులుతోచెప్పి రాయించుకొనేవాడు. తన కుటుంబపు అంతరంగిక విషయాలు కూడా చెప్పేవాడు. ఒకనాడు మాటల్లో "పంతులుగారూ! మీ అంత తెలివైనవాడు మరెవడూ లేడండి" అన్నాడు శంకరయ్య.

"ఏం అలా అన్నారు?"

"చూసేరా! నా భార్య ఉందా. ఒట్టి దగాకోరు మనిషి. దానికి రాతా చదువూ రెండూ వచ్చు. అయితేనేం. ఎంతసేపూ పద్దులు రాసుకుంటూ వస్తుంది. కాని స్నానం చేసుకుని రామకోటి రాసుకోవే—చేసిన పాపమైనా పోతుంది' అంటే దాని మనస్సు అటువైపే వెళ్ళదు."

"వ్యవహారం పద్దులు రాసుకోకపోతే రాబట్టవలసిన డబ్బు ఎలా జ్ఞాపకం ఉంటుంది."

"డబ్బు! డబ్బు!!మీకూ అదే పిచ్చి ఉన్నట్లుందే! మీరు కూడా ఆ ఆడభూతాన్ని వెనకేసుకొస్తారేం పంతులుగారూ"

సూరిపంతులు కొంచెం కొంచెం గ్రహించుకుంటున్నాడు. సత్తెమ్మ మంచిదే అని అన్నప్పుడల్లా శంకరయ్యకి కోపం ఎక్కువవుతూ ఉండేది. కాని ఆవిడ గురించి ఏమీ చెడుగా అనేవాడుకాదు. సత్తెమ్మగూర్చి కొత్త విషయాలు తెలుసుకోవాలన్న కోరిక సూరిపంతులకి హెచ్చు కాజొచ్చింది. అందువలన ప్రయోజనం కూడ ఉండవచ్చు అని సూరిపంతులు భావన.

"ఆవిడ మంచి మనిషేనండి" శంకరయ్యకి కోపం రావాలనే అలా అన్నాడు

"పాపాత్మురాలు పంతులుగారూ మహా పాపాత్మురాలు! ఒకసారి నాకే ద్రోహం తలపెట్టింది" అంటూ విచారంలోపడి ఆలోచిస్తూ ఉండిపోయేడు.

"మీ మనస్సు గాయపెట్టినట్టున్నాను శంకరయ్యగారూ! నన్ను మన్నించండి!"

"అబ్బే మీదికాదు తప్పు. అదంతా నా గ్రహపాటు. నేను చెడ్డవాణ్ణి. తాగుతాను. ఎందుకు తాగుతాను? ముప్ఫైఐదేళ్ళు కాయకష్టంచేసి ఎంక్రీ డిపార్టుమెంటులో ఫిట్టరుగా రిటైరయ్యాను. నేను పని చేసి చేసి అలసిపోవడం మూలంగా సాయంత్రం పూట తాగుతేనేగాని నాకు హాయి కనిపించేదికాదు. ఆవిధంగా తాగుడికి అలవాటుపడ్డాను. మొదట్లో మోతాదుగానే ఉండేది రాను రానూ ఎక్కువయింది. దానికంతటికీ సత్తే కారణం నేను దానికి మొగుడినే అంటారా నా డబ్బు తెగతింది తినితిని కొవ్వు బలిసిపోవడాన్ని మంచీ చెడూ మరిచిపోయింది. నా

ంట్లో కారంజల్లి ఇష్టం వచ్చినట్లు వేషం వేయబోయింది అదేమొదలు 'నాకు తాగుడు ఎక్కువవడం దానికి నావలన తాపులు ఎక్కువవడం అదేమొదలు ఆ వెధవ నా గుమ్మం ఎక్కలేదంటే నమ్మండి!''

శంకరయ్య చెప్పిన విషయాలు బోధపర్చుకోలేక సూరిపంతులు కొంచెం తికమకపడ్డాడు. మధ్యలో అన్న 'వెధవ' ఎవరా అని వూహించుకుంటూ 'ఈ చెప్పినదంతా నిజమా, సత్తెమ్మ జీవితంలో ఇన్ని అగాధాలు ఇమిడిఉన్నాయా' అని ఆలోచిస్తూ అన్నాడు

''కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుంది ఈ సంగతులన్నీ నా కెందుకు చెప్తారు?''

''అదెందుకో పంతులుగారూ! మీతో మాట్లాడుతూఉంటే, అన్ని సంగతులు చెప్పెయ్యాలనుంటుంది. మీరు చాలామంచి వాళ్ళు కాబట్టే చెప్తున్నాను నిజంగా మీరు బీడీ కూడా కాల్చరని తెలిసిన తర్వాత నా జీవితంలో మీలాంటివాళ్ళని మొట్టమొదటిసారిగా చూసేననే చెప్పాలి''

''ఆ! అదీ ఒక మంచి పనేనా ఏమిటి?''

''వినండి. ఇంకా వినండి. చెప్తున్నాను నేను రిటైరయ్యాక నా సెటిల్మెంట్ డబ్బు అంతా కలుపుకుని మూడువేల రెండువందల నలభై ఏడు రూపాయలు వచ్చేయి ఐదు రూపాయలు కాబోలు ఆ డబ్బు తీసుకుని వచ్చిన కేషియరు బంట్రోతుకి నా చేత్తోనే నిచ్చేను మిగిలిన సొమ్మంతా మాసత్తి తనపేర బేంకులోవేయింపించింది 'నాగతి ఏంకానే?' అంటే 'నువ్వు ముసిలాడివి నాకు ముసలితనం వచ్చిందా ఏమిటి? నా సరదాలు తీరద్దూ! అంటూ' ముదరగించింది సరిలే పోనిమ్మని, ఆ డబ్బంతా దానిపేర బేంకులో వేసేను ముసిలి మొగుడు పడుచుపెళ్లాం ఉంటే ఇదే చికాకు పెద్ద చిక్కొను. ఆ డబ్బుతో వడ్డీ వ్యాపారాలు చేస్తున్నాది. అలాగే బుద్ధిగా ఉండకూడదూ? నా కోసరం మట్టుకూ అర్థరూపాయి ఇచ్చి తాగమనీది కూడా!''

''అయితే మీ కా సమస్య సులువుగానే తెగిందన్న మాట!''

''అయ్యో పంతులుగారూ! మీరు ఒట్టి వెర్రిబాగులవాళ్ళలా ఉన్నారే. ఆడదాని మనస్సు గ్రహించుకోలేరు. అందులో మా సత్తి మనస్సు గ్రహించడం బ్రహ్మతరంకాదు''

ఈ సంగతి మాత్రం సూరిపంతులుకి నిజమే అనిపించింది జవాబేమీ ఇవ్వకుండానే నవ్వేడు. కథ రక్తి కడుతున్నదని, చెప్పవలసిన ముఖ్య విషయం కాంతమ్మ కూడా అక్కడే తిరుగుతూ ఉండడాన్ని సందేహించి శంకరయ్య చెప్పకుండా ఉన్నాడని గ్రహించేడు. అందుచేత భార్యనిపిల్చి ''నాకూ శంకరయ్యకీ రెండు కప్పుల కాఫీ పెట్టుమీ'' అని ఆమెను వంటింట్లోకి పంపించేడు ఇటు శంకరయ్య ముఖంగా తిరిగి ''ఆడదాని నోట్లో నువ్వు గింజ కూడా నానదంటారు. ఏమాటా కడుపులో పెట్టుకుని గుట్టుగా ఉండలేనిదీ ఆడదే! అందుకే మా కాంతాన్ని మన మాటలు వినకుండా చేయాలని కాఫీ నెపమ్మీద పంపించేను'' అన్నాడు సూరిపంతులు ఈ ఉపాయానికి శంకరయ్య ముగ్ధుడయ్యాడు అసలు సంగతి కాంతమ్మ రాకుండానే చెప్పాలి' అనుకుంటూ శంకరయ్య మళ్ళా మొదలు పెట్టేడు ''నన్ను తాగమని డబ్బు లిచ్చేది. నేను ఇంట్లో లేకపోవడం

సంఘ సేవ

చూసి ''కాంతమ్మ వస్తున్నాదేమో అని అటు చూసి, రాలేదని నిర్ధారణ చేసుకుని ''డ్రైవరు ఆదినారాయణ లేడండీ! వాడితో మరగడం మొదలు పెట్టింది. సూచా వాచా ఈ సంగతి నాకు తెలిసింది, కాని, ముసిలిమొగుడు పడుచుపెళ్ళాం ఉన్న చోట ఇలాంటి సంగతులు లేస్తాయికదా అని అది ఒక పుకారుక్రింద జమకట్టి లక్ష్యం చెయ్యలేదు ఒకనాడుమాత్రం మా సత్తి, ఆ ఆదినారాయణా బేంకులో డబ్బు తీసుకుని లేచిపోదామనుకున్నారు ఆ కుట్ర నాకు తెలిసిపోయింది అయ్యో! ఎలా తెలిసింది ఎవరు చెప్పేరు అని మాత్రం అడగకండి. తెలిసిందే తడవుగా సత్తెమ్మని పులుసులోకి ఎముక కూడా లేకుండా చావకొట్టేను ఆవెధవని ఒదిలిపెట్టేననా అనుకుంటున్నారు? వాడికి నా స్నేహితుల సహాయంతో తోలు ఒలిపించేననుకొండి. అంతే!

> ఒక ఉపాధ్యాయుడు తన తెలివితేటలు విద్యార్థులకు చూపించాలని ''దారం పొడుగెంత?'' అని ఒక ప్రశ్న వేసాడు. దీనికి ఒక తెలివిగల కుర్రాడు ''సార్ సరిగ్గా దారం మధ్యనుండి ఏ కొనకైనా గల దూరాన్ని రెండుతో హెచ్చిస్తే దారం పొడుగువస్తుంది.'' అని సమాధాన మిచ్చాడు.
>
> నాగేశ్వరరావుబాబీ (విజయవాడ-1)

రెండు రోజులలో ఈవూరినుంచి బదిలీ చేయించుకుని వాళ్తేరు పోయేడు వాడికి పోయీకాలం కాకపోతే చక్కని భార్య, ఇద్దరు పిల్లలూ ఉండికూడా ఈ పనేమిటి చెప్పండి నాకొకటే సంతోషం మా సత్తి బాగుపడినా బాగుపడకపోయినా, ఆ ఆదినారాయణ బాగుపడ్డాడుకదా అని'' అంటూ శంకరయ్య ఒక పెద్ద నిట్టూర్పు విడిచిపెట్టేడు

ఇంతలో కాంతమ్మ కాఫీ తెచ్చింది ఇద్దరికీను. శంకరయ్యా, సూరిపంతులూ మెల్లి మెల్లిగా ఊదుకుంటూ తాగుతున్నారు కాఫీ

''ఇవన్నీ మీ గుండెలలో పెట్టుకోవాలి పంతులుగారూ మా కుటుంబ రహస్యాలు'' అంటూ మళ్ళా కాఫీ తాగడంలో నిమగ్నుడయ్యాడు శంకరయ్య.

కాఫీ తాగడం పూర్తిచేసిన సూరిపంతులు కప్పు కిందపెడుతూ ''ఎంత మాటన్నారు నమ్మిన వాళ్ళని మోసం చెయ్యడం నా జన్మకిలేదు'' అన్నాడు

''నాకు తెలీదూ?'' అంటూ శంకరయ్య కూడా కప్పు కింద పెట్టేడు

శంకరయ్య ఒట్టి బోళామనిషి, దాపరికం లేనివాడూను.ఇటువంటి శంకరయ్యకి ద్రోహంఏవిధంగా చేయాలనిపించిందా అని సత్తెమ్మనిగూర్చి తలపోస్తూ సూరిపంతులు ఆశ్చర్యపోయేడు సత్తెమ్మ ప్రవర్తన తన గుండెలను కోస్తూఉండబట్టే ఆ బాధ తగ్గడానికని సూరిపంతులుకి చెప్పి ఊరటపొందేడు శంకరయ్య ''మాసత్తి గురించి నేనే చెప్పడం మీకు నమ్మకం కుదరలేనట్లుంది'' అన్నాడు శంకరయ్య.

''మీకు మీ వాళ్ళనుగూర్చి అబద్ధం చెప్పవలసిన పనేమిటుందీ?'' సమాధానాన్ని స్ఫురింపచేసే ఈ ప్రశ్న సూరిపంతులు వెయ్యడం శంకరయ్యకు తృప్తికలిగించింది

''నాకింక కావలసిందేముంది పంతులుగారూ! ఎలాగో ఒకలాగ ఈ వార్ధక్యం గడిపి చావడమేకదూ! సాధారణంగా కాయకష్టంచేసి బతికినవాళ్ళు రిటైరయినదే తడవుగా చచ్చిపోతారు. నేనుమాత్రం ఇంకా బతికే ఉన్నాను. అందుకే నాకీ విచారం.''

''శివుని ఆజ్ఞలేనిదే చీమకూడా కుట్టదు. మనం అనుకుంటే చావొస్తుందా, బతకాలంటే బతుకుతామా!''

''మంచిమాటన్నారు నా మనసుకి నచ్చిన మాట.''

ఇంతలో కాంతమ్మ ఏదో పనుండి అక్కడకొచ్చింది. ఆప్యాయంగా శంకరయ్య ఆవిడనుచూసేడు.

''మీ కాంతమ్మను చూస్తూఉంటే నా పెద్ద కూతురు జ్ఞాపకం వస్తుంది'' అంటూ కళ్ళ చెమ్మ చేసుకున్నాడు. సూరిపంతులు విన్నాడు. ''నా మొదటి భార్య పదేళ్ల క్రిందట పోయింది. అప్పటికి నాకో కుమార్తె ఉండేది. ఎనిమిదేళ్ళుండేవి పెద్దకళ్ళు, తెల్లని శరీరం, అచ్చు తల్లే అనుకొండి ఈలోగా మావాళ్ళు! నాకీ దెయ్యాన్ని కట్టబెట్టేరు, నా ఆస్తి పోతుందని, నా వయసు మళ్లిపోలేదనీ కబుర్లు చెప్తూ సత్తిని కట్టుకున్నతర్వాత నాకన్నీ కష్టాలే! మరొక్క సంవత్సరంలోపుగానే నా కూతురికి—నా మాణిక్యాల తల్లికి—మశూచి వచ్చింది. అప్పుడు సత్తితో శతపోరు పెట్టేను—అమ్మవారికి ఉపారాలు తియ్యమని, మేకపోతుని బలివేస్తామని మొక్కమని—'నా కూతురా ఏమిటి? నేనలా చెయ్యను పో' అంది. అంతకన్న కఠినులు ప్రపంచంలో ఉంటారా పంతులుగారూ! సరైన సంరక్షణలేక నా కూతురు 'నాన్నా నాన్నా' అంటూ చచ్చిపోయింది'' అంటూ వలవల ఏడ్చేడు శంకరయ్య సూరిపంతులుకూడా కళ్లంట నీళ్ళు తెచ్చుకున్నాడు

చాల ఆలస్యమైందంటూ శంకరయ్య లేచాడు సూరిపంతులు ఒక రూపాయితీసి శంకరయ్య జేబులో కుక్కేడు ''వద్దు పంతులుగారూ! వద్దు. మీ సొమ్ము కష్టార్జితం నా కక్కర్లేదు'' అంటున్నా సూరిపంతులు తీసుకోమని బలవంతం చేసేడు శంకరయ్య చేతులెత్తి దండం పెడుతూ, ''ఇది నా కష్టాలని కడిగిపారేసేమందుకి పెట్టుబడి. మీ ధర్మమా అని కొన్నాళ్లనుండి హాయిగా ఉంటున్నాను'' అంటూ శంకరయ్య కల్లుదుకాణాల దారిలో పడ్డాడు

సత్తెమ్మ జీవిత చరిత్ర నెమరువేసుకుంటూ సూరిపంతులు మంచమ్మీద చేరపడ్డాడు. ''తనకు తెలిసిన పరమరహస్యాన్ని ఉపయోగించి సత్తెమ్మను దండిస్తే! ఛీ! ఛీ! అలాంటి అవినీతికరమైన పని చెయ్యకూడదు. అలాగే ప్రవర్తిస్తే

తనకూ సత్తెమ్మకూ ఉన్న తేడా ఏమిటి ఆమె తిన్నఇంటివాసాలు లెక్కపెడితే, తాను నమ్మిన శంకరయ్యకు మోసం చేసినవాడవుతాడు అంత టితో ఆగిపోతుందా ఆ పెంట పెరుగుతుంది. కొండంత పెరిగాక విరిగి తనమీదే పడితే, అందులో కాంతమ్మ నలిగిపోతే "సూరిపంతులుకి ఆలోచి స్తున్న కొలదీ భయం ఎక్కువయింది. సత్తెమ్మ బాధ తప్పించుకోవడానికి ఏ మార్గమూ అగుపించ కుండా పోయింది శంకరయ్యతో స్నేహం సత్తెమ్మ బాధని తప్పించుకోవడానికే చేసినా, ఇప్పుడు శంక రయ్యని అవిధంగా ఉపయోగించుకోవడానికి మన స్సొప్పుకోకుండా ఉంది. శంకరయ్యవలన కూడా ఆర్థికంగా తనకు ఇబ్బంది కలుగుతున్నా, ఆయన కల్మషంలేనివాడు ఈవిధంగా న్యాయాన్యాయాలు ధర్మాధర్మాలు నిర్ణయించడంలో సూరిపంతులు బుర్ర పాడుచేసుకుంటున్నాడు పూసగుచ్చినట్లు అన్ని వివరాలు చెప్పినా, కాంతమ్మ సరైన ఉపాయం సూచించలేకపోయింది.

ఇటు సత్తెమ్మకూడా నానా హైరాన పడు తూంది. శంకరయ్యతో స్నేహం చెయ్యడంవలన తన గుట్టుమట్లన్నీ శంకరయ్య సూరిపంతులుతో చెప్తాడని, ఆ విషయాలని ఆధారంగా చేసుకుని తనకు హానిచెయ్యగలడని ఏనాడో ఊహించింది. అందుచేత శంకరయ్యకీ సూరిపంతులుకీ గల స్నేహం విరవడానికని అన్ని ప్రయత్నాలూ చేసింది చిన్న చిన్న ఫిర్యాదులు చేసింది పంతులుతో స్నేహం మంచిదికాదని బోధపర్చింది కాని శంకరయ్య కవేమీ పట్టనట్లూరుకున్నాడు. ఒకనాడు, ఆఖరు ప్రయ త్నంగా, పెద్ద తరహా ఫిర్యాదే చేసింది "నువ్వె ప్పుడూ కల్లుపాకలోనే వుంటావు నా గతి ఏమవు తుందో నీ కక్కర్లేదు" అంటూ

"అదేమిటి! నీనోటంట అలాంటి మాట లెప్పుడూ రాలేదే?"

"నువ్వెప్పుడూ తాగి నిషామీద ఉంటే ఎప్పుడు చెప్పమంటావు" నా బాధ నీకు కావాలా ఏమేనా? నీ తాగుడూ, నీ సూరిపంతులూ తప్ప."

"పంతులుగారిమీద ఎందుకే విరుచుకుని పడతావు. నువ్వు పడుతూన్న ఆ యమబాధ ఏమిటో కాస్త చెప్పరాదూ?"

"పంతులుగారు! మర్యాద కూడాను ఆ మనిషికి."

"మాటలు తిన్నగా రానియ్యవే అనవసరంగా ఎందుకలా పేరుస్తావు"

"ఆ పంతులు నావేపే ఎప్పుడూ చూస్తూ ఉంటాడు."

"అబ్బో! పతివ్రతలాగ మాట్లాడుతున్నావే"

"నీ కన్నీ వేళాకోళాలే పాలు తీసుకున్నప్పుడు చేతికి చెయ్యి తగిలించాలనే తొందర పడతాడు"

'పగలల్లా ఆఫీసులో ఉంటాడు రాత్రి కాంతమ్మ మ్మతో ముచ్చటలాడుకుంటాడు మరి నిన్నెప్పుడు చూస్తున్నాడంటావు"

"చూడటానికి ప్రత్యేకించి టైము కావాలా ఏమిటి"

"ఓహో! నువ్వు పచ్చని పంతులు సంసారాన్ని పాడుచెయ్యాలని చూస్తున్నావన్నమాట!!"

"ఛీ నీతో మాటలేమిటి" అంటూ సత్తెమ్మ ఇంట్లోకి వెళ్తూ, శంకరయ్యకి వినపడేలాగ "నీకా కాంతమ్మ ఏదో మందుపెట్టింది అందుకే కట్టు కున్న పెళ్లాం కూడా నీకు అక్కర్లేకపోతున్నాది"

అంది. ఈ మాటలకి శంకరయ్య రౌద్రాకారు డయ్యాడు కాని తమాయించుకున్నాడు కాంత మ్మను చూస్తే తన కూతురు జ్ఞాపకం వస్తుంది. అందుచేతనే కాంతమ్మను ఏమన్నా సహించడు సత్తెమ్మకు ఏ ఉపాయం తోచక తికమక పడు తూంది

యథాప్రకారం శంకరయ్య మళ్లా "పంతులు గారూ" అని పిలుస్తూ గుమ్మంలో కూర్చున్నాడు. శంకరయ్య చాల సంతోషంగా ఉన్నాడు. పంతులు తన వేపు చూస్తున్నాడని సత్తెమ్మ చెప్పిన మాటలు జ్ఞాపకం తెచ్చుకుంటూ నవ్వుకున్నాడు సూరి పంతులు కూడా వచ్చి కూర్చున్నాడు సూరిపంతులు చాలా విచారంగా, నీరసంగా ఉన్నాడు అది శంక రయ్య చూసి

"అదేం. నీరసంగా ఉన్నట్లున్నారు. ఒంట్లో బాగులేదా" అన్నాడు

"అబ్బే! అప్పుడప్పు డలా ఉంటుంది. అంతేకాని మరే చికాకూ లేదు"

"మీకు హుషారెక్కేమాట చెప్తాను వినండి"

"చెప్పండి"

శంకరయ్య ముందే నవ్వేడు.

"మా సత్తి ని మీరు చూస్తున్నారటండోయ్. నాకు ఫిర్యాదు చేసింది."

"ఎంతమాటన్నారు. శంకరయ్యగారూ! ఆవిడ" అని ఇంకా పూర్తి చెయ్యకముందే కాంతమ్మ ఇవతలి కొచ్చింది కాంతమ్మకి అన్నిసంగతులూ తెలిసేయి. కాని భర్తని కాదని తనెందుకు ముందుకు రావడం అని ఊరుకుంది సూరిపంతులు ధర్మాధర్మాలు న్యాయాన్యాయాలు అని తలబాదుకుంటూ ఉంటే "తనకు మాలిన ధర్మము మొదలు చెడ్డ బేరము" అని చిన్నప్పుడే తెలుసుకున్న సామెత పాడిచ్చి, చెయ్యవలసిన పని నిర్ణయించమంది కాని సూరి పంతులు వెనుకంజ వేసేడు 'ఆలస్యాదమృతం విషం' అన్న ఆర్యోక్తి నిజం అయింది ఇప్పుడు సత్తె మ్మకు తన కాపురం మంట కలపాలన్న దుష్ట సంక ల్పం పుట్టింది అని అనుమానం తోచింది అందుకే ముందూ వెనకా ఆలోచించకుండానే ఇవతలి కొచ్చింది "ఆయన చూడలేదండి నేను, నేనూ అలా చూసేను ఎవరో కొత్తమనిషి మీ ఇంటి కొస్తే ఆడదానికుండే కుతూహలంకొద్దీ ఎవరా అని చూసేను అందు కావిడ కోపం తెచ్చుకుందేమో ఫెడీలుమని తలుపులు వేసుకుంటూ ఆ కొత్త మనిషి ఆవిడ లోపలికెళ్లేరు సత్తెమ్మగారి తమ్ము డేమో అనుకున్నాను" అంది కాంతమ్మ శంక రయ్య ముఖంలో నెత్తురు చుక్క కూడా లేదు. "ఆ మనిషిని 'ఆదీ' అని కాబోలు పిల్చింది సత్తెమ్మ గారు" అని కాంతమ్మ ఇంట్లో కెళ్లింది

శంకరయ్య శరీరమెల్లా తేళ్లూ, జెర్రులూ ప్రాకుతున్నట్లయింది మరొక్క క్షణం కూడా నిలబడలేకపోయేడు ఆ వచ్చినవాడు ఆదినారాయణే అని ధృఢనిశ్చయంఅయిపోయింది. 'కాంతమ్మ అబద్ధం ఆడదు తనకు కూతురు వంటిది ఈసారి సత్తికి తగిన బుద్ధి చెప్పాలి' అనుకుంటూ లేచేడు శంక రయ్య సూరిపంతులు వైపు చూడకుండానే గుమ్మం దిగేడు సూరిపంతులు తొందర తొంద రగా లోపలికెళ్లి "కాంతం! ఎంతపని చేసేవు అన్యాయంగా ఆ సంగతిచెప్పి, శంకరయ్యగారి మనస్సు పాడుచేసేవు. అతనిప్పుడు తప్ప తాగి ఆ సత్తెమ్మని

పీంచేస్తాడో ఏమిటో. మనం కూడా ఆ కుళ్లు నేర వలవిషయాల్లో ఇరుక్కోవలసి వస్తుంది" అన్నాడు.

"ఇలా పిల్లిలా ఒదిగి బతికేకన్న ఆర్భాటంగా నింద పడటమే మేలు ఎన్నాళ్లని ఆ సత్తెమ్మకి నేను సలాము పెట్టడం?"

"అయితే ఆదా చెయ్యవలసింది ?"

కాంతమ్మ మరేం మాట్లాడలేదు. వేగంగా పన్ను తోముల్చుకుని ఏమి ఉప్పెన జరగబోతుందో, తప్ప తాగి వచ్చిన శంకరయ్య ఏమి రభస చేస్తాడో అని బెంగతో మంచమ్మీద కూర్చున్నారిద్దరూను. అర్ధరాత్రి కావస్తూన్నా ఏ భయంకర దృశ్యం అగుపించకపోవడాన్ని శంకరయ్య తిరిగి వచ్చినట్లు కూడా తెలియకపోవడాన్ని, కాంతమ్మే ముందు నిద్రపోయింది తర్వాత సూరిపంతులు నిద్రపోయేడు.

3

తెల్లవారి ఏడున్నరయినా పాలు పట్టుకుని సత్తెమ్మ రాకపోయేసరికి, రాత్రికి రాత్రి శంకరయ్య సత్తెమ్మని చంపేసేడేమిటిచెప్మా అని భయపడ్డాడు. లేచి చూసేసరికి శంకరయ్యే స్వయంగా పాలు పిండుతున్నాడు బితుకు బితుకుగా శంకరయ్యకు ఎదురుగా నిలబడ్డాడు

'నమస్కారమండీ పంతులుగారూ! మా సత్తి ఆదినారాయణతో లేచిపోయింది. కాంతమ్మ చెప్పిన మాటలు నిజమే వాడికి కలకత్తా బదిలీ అయిందట! పోతూ పోతూ దార్లోనేకదా సత్తి కూడా ఉందని నిన్నను చూడటానికని ఒచ్చేడు వాడివెంట వెళ్ళి పోయింది ఎప్పుడు వెళ్ళిందో ఎలా వెళ్ళిందో ఏమీ తెలియదు నేను తిరిగొచ్చేసరికి తలుపు లన్నీ బారుగా తీసేసి ఉన్నాయి ఏవో దాని బట్టలూ, నగలూ తప్ప మిగిలినవన్నీ జాగ్రత్తగా ఉన్నాయి. ఏమిటో దానికలా దుర్బుద్ధి రాసిపెట్టేడు" అని శంకరయ్య పాలు పిండడంలో నిమగ్నుడయ్యాడు. మంొకడితో లేచిపోయిన తన భార్య గురించి అంత నిర్లిప్తంగా ఉండడం ఒక్క శంకరయ్యకే తెలుసు! శంకరయ్య కల్మషంలేని మనిషి !!!

ఈ హఠాత్పరిణామానికి కొంచెం కలవర పడ్డాడు సూరిపంతులు తర్వాత కొంత శాంతి లభించింది "హమ్మయ్య" అనుకున్నాడు సత్తెమ్మ బాధ అన్నాళ్లకేనా వదిలినందుకు అందరికన్నా ఎక్కువగా కాంతమ్మ సంతోషించింది ఆ వెంటనే దారిని పోతున్న పాలవాడిని పిల్చి చిక్కటి పాలు వాడుకగా ఇమ్మని నిర్ణయించుకున్నారు కాంతమ్మ సంసారం కుదటపడింది ★

చిత్రకారుడు—గుమ్మలూరు రామకృష్ణ
(హైదరాబాద్)